# Official Spokesperson's response to media queries on the demise of Father Stan Swamy

July 06, 2021

# ఫాదర్ స్టాన్ స్వామి మరణంపై మీడియా ప్రశ్నలకు అధికార ప్రతినిధి స్పందన

జూలై 06, 2021

**ఫాధర్ స్టాన్ స్వామి మరణంపై మీడియా ప్రశ్నలకు స్పందనగా అధికార ప్రతినిధి శ్రీ అరిందం బాగ్చీ ఈ విధంగా పేర్కొన్నారు:**

"ఫాదర్ స్టాన్ స్వామి మరణంపై వార్తా కథనాలు మా దృష్టికి వచ్చాయి.

2. చట్ట ప్రకారం జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ) ఫాదర్ స్టాన్ స్వామిని అరెస్ట్ చేసి అదుపులోకి తీసుకుంది. ఆయనకు వ్యతిరేకంగా ఉన్న ప్రత్యేకమైన ఆరోపణల దృష్ట్యా, కోర్టులు ఆయన బెయిల్ దరఖాస్తులను తోసిపుచ్చాయి. భారత్‌లోని ప్రభుత్వ సంస్థలు ఏవైనా చట్టాల ఉల్లంఘనలకు పాల్పడితేనే చర్యలు తీసుకుంటాయి, అంతేకానీ చట్టబద్ధంగా హక్కులను కలిగి ఉండటంపై కాదు. అటువంటి చర్యలన్నీ కూడా కచ్చితంగా చట్టానికి అనుగుణంగానే ఉంటాయి.

3. ఫాదర్ స్టాన్ స్వామి అనారోగ్య పరిస్థితుల దృష్ట్యా, బాంబే హైకోర్టు ఆయనకు ప్రైవేటు ఆసుపత్రిలో వైద్య చికిత్సను అందించేందుకు అనుమతించింది, అక్కడ ఆయన మే 28 నుంచి అన్ని రకాల వైద్య సేవలను పొందుతూవచ్చారు. ఆయన ఆరోగ్యం మరియు వైద్య చికిత్సలు కోర్టుల ద్వారా నిశితంగా పర్యవేక్షించబడ్డాయి. ఆరోగ్యపరమైన సమస్యల కారణంగానే ఆయన జూలై 5న తుదిశ్వాస విడిచారు.

4. భారత్ యొక్క ప్రజాస్వామ్య మరియు రాజ్యాంగబద్ధమైన రాజకీయ వ్యవస్థ అనేది స్వంతంత్రమైన న్యాయవ్యవస్థ ద్వారా, ఉల్లంఘనలను పర్యవేక్షిస్తున్న జాతీయ మరియు రాష్ట్ర స్థాయి మానవ హక్కుల కమిషన్‌లు, స్వేచ్ఛాయుత మీడియా అలాగే శక్తివంతమైన మరియు తమ అభిప్రాయాలను స్వేచ్ఛగా వ్యక్తపరిచే పౌర సమాజం ద్వారా నిర్వహించబడుతోంది. పౌరులందరి మానవ హక్కుల తోడ్పాటుకు అలాగే పరిరక్షణకు భారత్ కట్టుబడి ఉంది."

**న్యూఢిల్లీ**

**జూలై 06, 2021**

DISCLAIMER: This is an approximate translation. The original is available in English on MEA's website and may be referred to as the official press release.